ఆకట్టుకుంటున్న గణేశ్ మండపాలు


2


2

రైస్‌మిల్లుపై విజిలెన్స్ దాడులు..

AKSHARA TODAY

అక్షర నేటిడే

TOWARDS... TRUTH, TRUST, TREND

www.aksharatodaynews.com

లింబాద్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న నటి రష్మీ గౌతమ్



అక్షరటుడే, భీమ్‌గల్: యాంకర్, సినీ నటి రష్మీ గౌతమ్ సోమవారం భీమ్‌గల్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లింబాద్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. సోమవారం ఉదయం ఆమె ఆలయానికి వచ్చారు. అర్చక బృందం ప్రణీత్ , విష్ణు, నర్సయ్య, నారాయణలు సాదర స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టతను ఆమెకు వివరించారు. ఆమె వెంట యోగేశ్వర, నర్సయ్య, చింటూ, చందు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



రైతు హామీల అమలు కోసం కిసాన్ మోర్చా సైకిల్ యాత్ర..

అక్షరటుడే, నిజామాబాద్ సిటీ: రైతు హామీల అమలు కోసం కిసాన్ మోర్చా సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి పేర్కొన్నారు. ఈ మేరకు ఆ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఆ హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఎంపీ అర్వింద్ ఆదేశాల మేరకు బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో భారీ సైకిల్ యాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 27వ తేదీన బోధన్ నుండి ప్రారంభమై అక్టోబర్ 4వ తేదీన జగిత్యాల వరకు దాదాపు 180 గ్రామాల మీదుగా సైకిల్ యాత్ర కొనసాగుతుందని తెలిపారు. రైతులకు షరతులు లేకుండా రూ. 2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేయాలని దినేష్ కులాచారి డిమాండ్ చేశారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా వర్తింపజేయాలన్నారు. అన్ని రకాల వడ్లకు బోనస్ అందించడంతో పాటు, మేనిఫెస్టోలో పేర్కొన్న 10 రకాల పంటలకు బోనస్ చెల్లించాలన్నారు. పసుపు బోర్డు ఛైర్మన్ పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ.. దశాబ్దాల ఇందూర్ రైతాంగ కల అయిన జాతీయ పసుపు బోర్డును ప్రధాని మోదీ మంజూరు చేస్తే, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కార్యాలయ నిర్మాణానికి స్థలం ఇవ్వకుండా జాప్యం చేస్తుందన్నారు. బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, వెల్మ గంగారెడ్డి, అంతిరెడ్డి హరీష్ రెడ్డి, తోట చిన్నయ్య పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో ఫీడింగ్ సెంటర్లు ప్రారంభం



అక్షరటుడే నిజామాబాద్ సిటీ: మహిళా శిశు దివ్యాంగుల వయోవృద్ధుల శాఖ, జిల్లా మహిళా సాధికారిక కేంద్రం ఆధ్వర్యంలో, బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్‌లో తల్లిపాలిచ్చే క్యాబిన్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా రెవెన్యూ అధికారి గీత, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి రాజశ్రీ, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా సంక్షేమ అధికారి సౌందర్య ప్రారంభించారు. అధికారులు మాట్లాడుతూ, ఉద్యోగులు, సందర్శకులు ఐడీఓసీ కాంప్లెక్స్‌కు వచ్చే తల్లులు తమ శిశువులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో పాలిచ్చేందుకు ఈ క్యాబిన్లు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిచ్‌పల్లి సీడీపీవో ఫర్హత్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, మహిపాల్, ప్రణతి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావాణికి 111 ఫిర్యాదులు



అక్షరటుడే, నిజామాబాద్ సిటీ: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 111 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు, అదనపు కలెక్టర్ భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్‌వో గీత, జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, డీపీఓ శ్రీనివాస్, ట్రైనీ ఆర్డీఓ సందీప్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు.

నందిపేట్‌లో మినీ స్టేడియం కోసం స్థల పరిశీలన



అక్షరటుడే, నందిపేట్: మండల కేంద్రంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ముందుగా కుద్వాన్‌పూర్ గ్రామంలో మంజూరైన బీసీ వెల్ఫేర్, జ్యోతిబా పూలే పాఠశాల హాస్టల్ స్థలాలు పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలో.. క్రీడా మైదానం కోసం స్థలాలను పరిశీలించారు. ఐలాపూర్ గ్రామంలో జరుగుతున్న ఎస్సీ హాస్టల్ నిర్మాణ పనుల గురించి అధికారులతో తెలుసుకున్నారు. మండల కేంద్రంలోని పడిగల చెరువులో శిఖం భూమి, కబ్జా గురైన వివరాలు, చెరువు పూర్తి విస్తీర్ణం వివరాలు ఇవ్వాలని అధికారాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అనంత్ లక్ష్మణ్, సర్పంచ్ ఎర్రం లింగం, బీజేపీ మండల అధ్యక్షుడు రాజు, బీజేపీ సీనియర్ నాయకులు భూతం సాయి రెడ్డి, నాగ తారక్, బాధ్గుణ శివ, బీజేపీ రమేష్ పాల్గొన్నారు.



జెండా గుడిని దర్శించుకున్న అర్బన్ ఎమ్మెల్యే

అక్షరటుడే, ఇందూరు: నగరంలోని జెండా బాలాజీ ఆలయాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా సోమవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయక చవితికి ముందు ఇందూరులో జెండా ఉత్సవాలు నిర్వహించడం సాంప్రదాయమన్నారు. ఎన్నో ఏళ్లుగా తాను జెండా జాతరలో పాల్గొంటున్నానని గుర్తు చేసుకున్నారు. జెండాను నగర పురవీధుల్లో శోభాయాత్రగా ఊరేగింపు తీయడం, బాలాజీ ఆలయంలో వారం రోజుల పాటు పూజించడం ఆనవాయితీ అన్నారు. కార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటర్ నాగోళ్ల లక్ష్మీనారాయణ, నాయకులు మాయవార్ కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి పోషకాహారం కీలకమని అధికారులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు సమతుల్య ఆహారం అందించడం ద్వారా రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యలను నివారించవచ్చని సూచిస్తున్నారు. ఈ లక్ష్యంతో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'పోషణ మాసోత్సవాలు' నిర్వహిస్తున్నారు.

- అక్షరటుడే, ఎల్లారెడ్డి



పోషణకు అభయం..

■ అంగన్‌వాడీ కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు ■ చిన్నారుల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ ■ పరిశుభ్రత పాటించాలని సూచన

కామారెడ్డి జిల్లా లో 1,195 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా గర్భిణులు 6,578 మంది ఉన్నారు. బాలింతలు 5,610మంది అలాగే ఆరేళ్ల లోపు చిన్నారులు 65,780మంది ఉన్నారు. అలాగే నిజామాబాద్ జిల్లాలో 1,501 అంగన్‌వాడీలు ఉండగా.. గర్భిణులు 9,621మంది ఉండగా.. బాలింతలు 6,428 మంది, ఆరేళ్లలోపు చిన్నారులు 50,496 ఉన్నారు. ఈ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించడంతో పాటు ఆరోగ్యం, పరిశుభ్రత, టీకాలు, ప్రాథమిక విద్యపై అవగాహన కల్పిస్తున్నారు.

పోషకాహారంపై విస్తృత అవగాహన

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న పోషకాహార పదార్థాలపై అవగాహన కల్పిస్తున్నారు. గుడ్లు, బాలామృతం, పోషకాహార పప్పులు తదితరాలను అందిస్తూ వాటి వినియోగం, ప్రయోజనాలను వివరిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులు, అవగాహన లేకపోవడం వల్ల సమతుల్య ఆహారానికి దూరమయ్యే కుటుంబాలకు ఈ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అధికారులు చెబుతున్నారు.

రోజుకో కార్యక్రమంతో చైతన్యం..

పోషణ మాసోత్సవాల్లో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో రోజుకో కార్యక్రమాన్ని నిర్వహించేలా కార్యాచరణ రూపొందించారు. అవగాహన ర్యాలీలు, పోషణ ప్రతిజ్ఞ, సదస్సులు, పోషణ ముగ్గులు, రక్తహీనతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో ప్రజలను భాగస్వాములను చేస్తూ పోషకాహార ప్రాధాన్యతను వివరించడంతో పాటు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పెంపొందించేలా చర్యలు చేపడుతున్నారు. కిశోర బాలికల్లో రక్తహీనత సమస్యను తగ్గించేందుకు ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నారు. శరీరానికి అవసరమైన పోషకాలు అందేలా ఆకుకూరలు, పప్పులు, కూరగాయలు, పండ్లు తదితరాలను ఆహారంలో భాగం చేసుకోవాలని సూచిస్తున్నారు.

పోషక వంటకాలపై అవగాహన

స్థానికంగా లభించే పదార్థాలతో సులభంగా తయారు చేసుకోగల పోషక విలువలున్న వంటకాలపై అంగన్‌వాడీ సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు. తక్కువ ఖర్చుతో అధిక పోషక విలువలు అందించే ఆహార పదార్థాలను గుర్తించి, వాటిని రోజువారీ ఆహారంలో చేర్చుకునే విధానాన్ని వివరిస్తున్నారు. పోషకాహారంతో పాటు పరిశుభ్రతకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులు సూచిస్తున్నారు. పోషణ మాసోత్సవాలను కేవలం అంగన్‌వాడీ కేంద్రాలకే పరిమితం చేయకుండా గ్రామస్థులు, మహిళా సంఘాలు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని అధికారులు సూచిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించే కార్యక్రమాలకు ప్రజలు హాజరై పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన పెంపొందించుకోవాలని కోరుతున్నారు.

తల్లీబిడ్డల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

గర్భధారణ సమయంలో తల్లి తీసుకునే ఆహారం పుట్టబోయే శిశువు ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. గర్భిణులు తప్పనిసరిగా పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని, రక్తహీనతను నివారించేందుకు వైద్యుల సూచనలు పాటించాలన్నారు. బాలింతలు, చిన్నారులకు కూడా వయసుకు తగిన పోషకాహారం అందించాల్సిన అవసరాన్ని వివరిస్తున్నారు.

డీజేలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవు



అక్షరటుడే, కామారెడ్డి : గణేష్ నిమజ్జనాల్లో డీజేలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ రాజేష్ చంద్ర హెచ్చరించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం డీజే నిర్వాహకులతో ఆయన సమావేశం నిర్వహించారు. నిమజ్జన ఊరేగింపుల్లో డీజే సౌండ్ సిస్టంల వినియోగానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని స్పష్టం చేశారు. జిల్లాలోని ప్రతి ఒక్కరూ తన కుటుంబ సభ్యులేనని, పది లక్షల జనాభా కలిగిన ఈ పెద్ద కుటుంబంలో డీజే ఆపరేటర్లు కూడా సభ్యులేనని, అందరి క్షేమం భద్రతే పోలీస్ శాఖ లక్ష్యమన్నారు. గత ఏడాది కామారెడ్డి పట్టణంలో ఒక్క డీజే లేకుండా సాంప్రదాయ దప్పులు, వాయిద్యాలతో నిమజ్జనాలు వైభవంగా నిర్వహించామని, అదే స్ఫూర్తిని ఈ ఏడాది కూడా కొనసాగించాలని, ఇతర ప్రాంతాల్లో డీజేల వల్ల జరిగిన విషాద ఘటనలు, వినికిడి లోపం, ఒత్తిడి, రక్తపోటు వంటి సమస్యలు హెచ్చరిక లాంటివన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ప్రాణహాని నివారణకు నవరాత్రుల మొదటి రోజు నుండే డీజేలపై పూర్తి నిషేధం విధించామని తెలిపారు. డీజే నిర్వాహకులు గణేష్ కమిటీల నుండి అడ్వాన్సులు తీసుకోవద్దని, తీసుకుంటే వెంటనే తిరిగి ఇవ్వాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే సౌండ్ సిస్టంలు సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రజలు పోలీసులకు సహకరించి సాంప్రదాయ వాయిద్యాలతో పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి, డీఎస్పీ మధుసూదన్, డీజే నిర్వాహకులు పాల్గొన్నారు.

ఏసీబీకి చిక్కిన మున్సిపల్ ఉద్యోగులు



అక్షరటుడే, నిజామాబాద్ సిటీ : నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. లంచం తీసుకుంటుండగా ఓ జూనియర్ అసిస్టెంట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో పాల్దా అశోక్ జూనియర్ అసిస్టెంట్ (ఎస్టాబ్లిష్‌మెంట్ సెక్షన్)గా, కలకంట్ల కిరణ్ కుమార్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి (ఆడిట్ సెక్షన్)గా పని చేస్తున్నారు. ఓ మహిళకు సంబంధించిన పెన్షన్ మంజూరు కోసం ఆమె సర్వీస్ బుక్‌లో ఇంక్రిమెంట్ ప్రొసీడింగ్స్ తయారు చేసి, అవసరమైన ఎంట్రీలు, ఇతర వివరాలను నమోదు చేయడం కోసం ఇద్దరు ఉద్యోగులు రూ.15 వేల లంచం డిమాండ్ చేశారు. దీంతో ఆ మహిళ కుమారుడు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. జూనియర్ అసిస్టెంట్ అశోక్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగి కిరణ్‌కుమార్ సోమవారం నగరంలోని రాజారాజేంద్ర చౌరస్తా సమీపంలో ఉన్న సీతారామ్‌నగర్ కాలనీలోని పద్మశాలి సంఘం వద్ద ఫిర్యాదుదారుడి నుంచి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వల పన్ని పట్టుకున్నారు.



ఐలాపూర్ గ్రామంలో రెండు డీజేలు సీజ్

అక్షరటుడే, నందిపేట్: ఐలాపూర్ గ్రామంలో గణేష్ నిమజ్జనంలో పాల్గొన్న రెండు డీజేలను సీజ్ చేసినట్లు ఎస్సై వినయ్ తెలిపారు. ఈ మేరకు సోమవారం వివరాలు వెల్లడించారు. ఇద్దరు డీజే నిర్వాహకులు మోతాదుకు మించి సౌండ్ బాక్స్‌లు పెట్టి పర్యావరణానికి హాని కలిగించే విధంగా ప్రవర్తించారన్నారు. ఆ రెండు డీజేలనుసీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తర లించామని.. వారిపై కేసు నమోదు చేశామన్నారు.



నందిపేటలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి


అక్షరటుడే, నందిపేట్: నందిపేట పట్టణ పద్మ శాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూల మాలవేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మందమైపాల్, భాజావలి, మాన్సూర్ భూమేష్, బాలగంగాధర్, కస్తూరి గంగాధర్, చింత శ్రీనివాస్, చిల్మెల విఠల్, మెకానిక్ శీను, దంతాల ఆనంద్, మేక హన్మాం డ్లు, సాగర్, సుధాకర్, తాళ్ల ధర్మపురి, తదితర సభ్యులు పాల్గొన్నారు.




అబ్బురపరుస్తున్న గణేష్ మండపాల సెట్టింగులు..


ఈ ఏడాది వినాయక మండపాల్లో భక్తితో పాటు క్రియేటివిటీ కూడా ఉట్టిపడుతోంది. కామారెడ్డిలో ఏర్పాటు చేసిన వివిధ గణపతి విగ్రహాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. దీంతో సాయంత్రవేళ ఆయా మండపాల వద్ద సందడి నెలకొంది.

– అక్షరటుడే, కామారెడ్డి





















వినాయకుడికి ప్రత్యేక పూజలు



అక్షరటుడే, మెండోరా: మెండోరాలో వినాయకుడికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ మాజీ ఎంపీపీ సుకన్య కమలాకర్ వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారికి నైవేద్యం సమర్పించి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానికులు పాల్గొని వినాయకుడి ఆశీస్సులు పొందారు.



సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

అక్షరటుడే, ఎల్లారెడ్డి: మండలంలోని సమస్యల పరిష్కారానికి రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో సోమవారం డివిజన్ స్థాయి ప్రజావాణిని ఆర్డీవో ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి మొత్తం మూడు ఫిర్యాదులు స్వీకరించారు. ఇందులో పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించినవి ఒకటి కాగా. రెవెన్యూ శాఖకు సంబంధించినది ఒకటి, మున్సిపల్ శాఖకు సంబంధించిన ఒక దరఖాస్తు ఉంది. వీటిని స్వీకరించిన అధికారులు, సంబంధిత శాఖల అధికారులకు సత్వరమే పరిష్కరించి, నివేదిక సమర్పించాలని ఆదేశించారు

యువత కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో ముందుకు సాగాలి



అక్షరటుడే, నిజామాబాద్ సిటీ: యువత కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో ముందుకు సాగాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ నాయకుడు, ఉద్యమ నేత కొండా లక్ష్మణ్ బాపూజీ 14వ వర్ధంతి సందర్భంగా వినాయక్‌నగర్ హనుమాన్ జంక్షన్‌లో ఆయన విగ్రహానికి నివాళులు అర్పించారు. ఒక శాసనసభ్యుడిగా, శాసనసభ ఉపనే తగా, మంత్రిగా రాష్ట్రానికి కొండా లక్ష్మణ్ బాపూజీ ఎన్నో సేవలం దించారని నరాల సుధాకర్ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో మంత్రి పదవికి రాజీనామా చేసి, తెలంగాణ వచ్చిన తర్వాతనే పదవులు తీసుకుంటానని శపథం చేసిన గొప్ప నాయకుడు ఆయన అని అన్నారు. తొంభై ఏళ్ల వయసులో కూడా విశ్రాంతి తీసుకోకుం డా బస్సు యాత్ర చేసి యావత్ తెలంగాణ ప్రజానీకానికి తెలంగాణ ఉద్యమ పాఠాలు నేర్పిన గొప్ప నాయకుడని కీర్తించారు. ఈ కార్యక్ర మంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు బుస్సా ఆంజనేయులు, దర్శనం దేవేందర్, చంద్రకాంత్, బగ్గలి అజయ్, సాయి బసవ కోడూరు స్వామి, గంగాధర్, అంకం రావు, మురళి, శ్రీనివాస్ తది తరులు పాల్గొన్నారు.

నల్లవెల్లి పాఠశాలకు ఆర్వో ప్లాంట్ మంజూరు

అక్షరటుడే, డిచ్‌పల్లి: ఇందల్వాయి మండలం నల్లవెల్లి గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు రూ.3లక్షల విలువ చేసే ఆర్వో ప్లాంట్‌ను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. భూపతిరెడ్డి మంజూరు చేశారు. ఈ మేరకు సోమవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు మంజూరుపత్రం అందజేశారు. విద్యార్థుల కు మంచినీటి వసతి కల్పించాలన్న ఉద్దేశంతో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయడం పట్ల విద్యార్థుల తల్లితండ్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో నల్లవెల్లి ప్యాక్స్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామశాఖ అధ్య క్షులు శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్ రాజు, మండల యువజన అధ్య క్షుడు సుమన్, వీడీసి అధ్యక్షుడు కుంట గంగారెడ్డి, రవీందర్, రాజులు, నవీన్, రవి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



ఆర్మూర్‌లో వినాయక నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

అక్షరటుడే, ఆర్మూర్ : పట్టణంలోని గుండ్ల చెరువు వద్ద గణేష్ నిమజ్జనానికి ఏర్పాటు చేసిన ప్రాంతాన్ని విద్యుత్‌శాఖ సీఈ నాగ ప్రసాద్ పరిశీలించారు. నిమజ్జన ప్రాంతం, శోభాయాత్ర మార్గంలో విద్యుత్ సరఫరా, విద్యుత్ భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించి, ఎలాంటి అంతరాయం లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. అలాగే నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేలా ముందస్తు ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. కార్యక్రమంలో ఆర్మూర్ డీఈ రఘు, ఏఈలు నజ్మా, సాయి వినాయక్ ఉన్నారు.



పోచమ్మగల్లీ గణేష్ మండపం వద్ద అన్నదానం

అక్షరటుడే, నిజామాబాద్ సిటీ: నగరంలోని పోచమ్మ గల్లీ భరత్ గాంధీ విజయ్ గణేష్ మండలి వద్ద అన్నదా నం చేశారు. అంతకుముందు వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. గల్లీలోని ఎస్సీ మాల సంఘం ఆధ్వ ర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు తర్ల రాజేష్, ప్రధానకార్యదర్శి తర్ల రమేష్, కోశాధికారి ఎడ్ల పవన్ కుమార్, గౌరవాధ్యక్షుడు ఎడ్ల ధనరాజ్, కార్యవర్గ సభ్యులు, అడ్వైజర్స్, ఈసీ మెంబర్స్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



రైస్‌మిల్లుపై విజిలెన్స్ దాడులు.. 275 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత



అక్షరటుడే, కామారెడ్డి: జిల్లాలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై విజిలెన్స్ అధికా రులు కొరడా ఝుళిపించారు. రామారెడ్డి మండలం రెడ్డిపేటలోని శ్రీ భాగ్యలక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లుపై ఎన్ఫోర్స్ మెంట్, టాస్క్ ఫోర్స్, సివిల్ సప్లై అధికారులు సోమవారం ఆకస్మికంగా దాడులు నిర్వ హించారు. పక్కా సమాచారం మేరకు రైస్ మిల్లు ఆవరణలో తనిఖీలు చేపట్టిన అధికారులు అక్ర మంగా తరలించేందుకు సిద్ధంగా ఉన్న సుమారు 275 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంతో కూడిన లారీని గుర్తించారు. బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారనే అనుమానంతో లారీని స్వాధీనం చేసుకుని రామారెడ్డి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ రైస్ మిల్లుపై గతంలో కూడా పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వలు, రవాణాకు సంబంధించి కేసులు నమోదైనట్లు అధికారులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న బియ్యం ఏ ప్రాంతం నుండి వచ్చింది, ఎక్కడికి తరలిస్తున్నారు, ఇందులో ఎవరి ప్రమేయం ఉంది అనే కోణంలో అధికారులు లోతుగా దర్యాప్తు చేపడుతున్నారు

శోభాయాత్రకు సహకరించాలి..



అక్షరటుడే, ఆర్మూర్: పట్టణంలో శోభాయాత్రలో పరిమిత సంఖ్యలో సౌండ్ పెట్టుకునేందుకు అనుమతించాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సాయి బాబా గౌడ్ కోరారు. ఈ మేరకు ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ వెంక టేశ్వర్ రెడ్డి, పట్టణ సీఐ సత్యనారాయణ గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజే శారు. వినాయక నిమజ్జన శోభాయాత్రలో రెండు టాప్‌లను, ఒక బేస్‌లకు అనుమతి ఇవ్వాలని విన్నవించారు. దీనికి ఏసీపీ, సీఐలు సానుకులంగా స్పందించిన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘు, కౌన్సిలర్లు నర్మె నవీన్, గుపాల భుపేందర్, తాటి హన్మాండ్లు, గంగాధర్ గౌడ్ నాయకులు రఘు, బబ్లు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

తెయూలో 2014 ఏడాది అధ్యాపకులకు పదోన్నతులు



అక్షరటుడే, తెయూ క్యాంపస్: తెలంగాణ యూనివర్సిటీలో 2014 ఏడాదిలో నియమితులైన అధ్యాపకులకు పదో న్నతులు లభించాయి. హైకోర్టు డివిజన్ బెంచ్ ఉత్తర్వుల ఆధారంగా, పాలక మండలి సమా వేశంలో రాష్ట్ర అడ్వకేట్ జనరల్ న్యాయ సలహా నివేదిక ఆధారంగా పదోన్నతులు కల్పించాలని తెయూలో ఏకగ్రీవంగా తీర్మానించారు. దీంతో 29 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లకు స్క్రీనింగ్, ఎవాల్యూషన్ దరఖాస్తుల అనంతరం పదోన్నతుల ఉత్తర్వులు అందజేసినట్లు వీసీ ప్రొఫెసర్ యాదగిరిరావు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వీసీ యాదగిరిరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరికి పదోన్నతి ఉత్తర్వులు అందుకున్న అధ్యాపకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

అవగాహనతోనే హెచ్ఐవీ వ్యాప్తికి అడ్డుకట్ట



అక్షరటుడే, కామారెడ్డి: హెచ్ఐవీ వ్యాప్తిని అవ గాహనతోనే నివారించవచ్చని వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వ ర్యంలో హెచ్ఐవీ/ఎయిడ్స్ పై ప్రజలకు అవగా హన కల్పించేందుకు కొత్త బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కళాజాత కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ప్రజలకు ఆరోగ్య అంశాలను సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించేందుకు కళాజాత, పల్లె సుద్దులు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. హెచ్ఐవీ వ్యాప్తి నివారణకు తీసు కోవాల్సిన జాగ్రత్తలు, అపోహలు-వాస్తవాలు, హెచ్ఐవీ పరీక్షలు, చికిత్స అంశాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని, ముఖ్యంగా యువతను ఈ కార్యక్రమాల్లో భాగస్వాములను చేసి చైతన్యవంతం చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా వారం రోజుల పాటు రోజుకు రెండు షోల చొప్పున కళాజాత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, గ్రామీణ ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రదీప్, డిప్యూటీ డెమో వేణుగోపాల్, డీపీఎం సుధాకర్, ఐసీటీసీ కౌన్సిలర్ నాగరాజు, సందిని కళాజాత బృందం సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.